గొప్పవారితో గుసగుసలు. 2.-చక్రవర్తులు:

# హరిశ్చంద్ర చక్రవర్తి

కీ॥ శే॥ వారణాసి శ్రీనివాసరావు

[కంగుల్దీసి పింజలుబోసి కట్టిన సరిగంచు పట్టుధోవతి: దానికిదగ్గ యుత్తరీయం; కుచ్చుల్జారవేలాడుచున్న నడుంకట్టు: కిరీటం, చెవుల చవుకళించే రత్నకుండలాలు, రత్నాల్దాపిన భుజకీర్తులు, మణిహారాలు, సింహతలాటాలూగల్గి రాళ్ళుదాపిన మురుగులుగల్గి; పై కుబికొచ్చే రాజసాన్ని దిగమింగుతూ ప్రకాశిస్తూన్న బ్రహ్మతేజస్సును గురుపించే మహామూర్తిమంతులు శ్రీ సత్యహరిశ్చంద్ర చక్రవర్తులవారు సాక్షాత్కరించగా—]

నేను: (నమస్కరిస్తూ) మహాప్రభో, ప్రథమ షట్చక్రవర్తీ, నమస్తే, నమస్తే, నమః.

హరి: సుఖీభవ, ఆయుష్మాన్భవ.

నేను: స్వామీ, తమ తేజస్సు నా కండ్లను మిరుమిట్లు గొల్పుతూంది. దాన్నొకింత తగ్గించకుంటే నే న్నిభాయించలేను.

హరి: అందు దుస్సహ మేం లేదోయ్ పిచ్చివాడా! కాసేపు తేరిపారచూస్తే అలవాటవుతుంది.

నే: స్వామీ, అంటారేగాని ఎంత తేరిపారజూస్తే సూర్యుడి తేజస్సీ కండ్ల కలవాటవుతుంది?

హరి: నీకు మామీదున్న భక్తికి సంతోషించాంగాని, మే మెక్కడ, వా రెక్కడ!

నేను: (కొంతసేపు కండ్లార్పుతూ చూస్తూ) చిత్తం. మా కాలంవాండ్లకు, నాకూ కొన్ని సందేహా లుండి వాటిని తమసన్నిధిలో తీర్చుకుందామని తమ ర్నుపాసించడానికి సాహసించా.

హరి: (ఏమిటవి అని అర్థమిచ్చే చూపు జూచి యూరకుండును.)

నేను: తమ వంశాన్ని వర్ణిస్తూ కాళిదాసు రఘువంశంలో వ్రాసిందంతా సత్యమా!

హరి: మహాకవి అసత్య మాడగల డని మీ రెల్లా గనుకోగల్గారు?

నేను: కవిత్వంగా, దానికి స్తోత్రపాఠం సహజము.

హరి: (చిరునవ్వు నవ్వి) దరిద్రదేవత తాండవ మాడిస్తూంటే కవి యేమైనా అంటాడు' ఏమైనా చేస్తాడు మా కాలంసంగతి సరే. కాళిదాసు నాటికా దేవత యెక్కడ తిరుగుతూందో గాని, యీ భరతఖండానికింకా రాలా. ఆమహాకవి యెంతో జూచి, విని, కాళి యెట్లు పలికిస్తే నట్లా పలికాడు. అట్లాటప్పుడు మీ శంక వ్యర్థం.

నేను: చిత్తం. అయితే: అజన్మశుద్ధానాం, అఫలోదయకర్మణాం, ఆసముద్రక్షితీశానాం, ఆనాకరథవర్త్మనాం, యథావిధిహుతాగ్నీనాం, యథాకామార్చితార్థినాం, యథాపరాధదండానాం, యథాకాలప్రబోధినాం! త్యాగాయ సంభృతార్థానాం, సత్యాయ మితభాషిణాం, యశసే విజిగీషూణాం, ప్రజాయై గృహమేధినాం శైశవేఽభ్యస్తవిద్యానాం, యౌవనే విషయైషిణాం, వార్ధకే మునివృత్తీనాం, యోగేనాం తేత నత్యజాం, రఘూణా మన్వయం వక్ష్యే— అన్నాడేండి, అదంతా నిజమేనాండి?

హరి: ఈ వర్ణన మే మెన్నడూ వినలా. అదంతా మా తర్వాతియుగాల్లో నెన్నడో జరిగిన కథ వారు మావంశీయులైనా. అట్లాకాకపోయినా, అది సత్యమై యుంటుం దాని మీరనుకోడానికి కారణం?

నేను: ఒక్కటి తీసుకుంటా: 'అజన్మశుద్ధానా' మన్నాడుకదా. పుట్టినప్పటినుండీ గిట్టేందాకా యెవరైనా శుద్ధులుగా వుంటారాని?

హరి: ఉండకూడదాని దానికి ప్రతి ప్రశ్న చేసుకుని సమాధానం గుదుర్చుకుంటే నీకు సంగతులన్నీ మబ్బువిచ్చినట్లు విడిపోతాయ్. దానికి కీలకంజెప్తాం విను. అందరూ అట్లాటివారై యుండరుకదా అని మీ సందేహానికి మూలం. దానికి సమాధానం-ఒక చెట్టున పండ్లుగాస్తే అన్నీ ఒక మాదిరిగా వుంటాయా? ఎక్కువభాగం మంచివైతే చెట్టు మంచి దనం? అట్లాగే వంశం. మరొకటి, ప్రతివ్యక్తీ ఏఘడియో రెప్పపాటో అపరిశుద్ధం గాకుండకూడదాని. అప్పుడుమటుకా చెట్టు ఉపమాన మెందుకు పట్టదూ? కాబట్టి సారాంశమేమిటంటే, ఆ వంశములో చాలావర కందరికీ, ప్రతివ్యక్తికీ చాలావర కంతేనని. అట్లాకాకుండా విమర్శిస్తే సృష్టిలో ఏదీ ఆగదు.

నేను: చిత్తం బోధమైంది. తమరు సత్యమంటే గొప్పపట్టుదలనీ, అట్లాటిపట్టుదలింకెవ్వరికీ లేదనీ, అందువల్లనే మీరెవ్వరూ నెన్నడూ బడని కష్టాలు పడ్డారనీ నేటివరకూ మే మందర మనుకుంటూంటాం.

హరి: (చప్పరించి) మా దొక మహా విషయం చేసారోయ్ మీరంతా. సత్యమంటే పట్టుదల లాకపోతే సృష్టి నడిచేదెట్లా, అసలది కలిగేదెట్లా. మాటన్నాం, దాన్ని జరపాలనకోకుంటే యే వ్యవహారం పాక్షపడుతుంది. యే వ్యవహారమసలు కలుగుతుంది. అది మాకే వుందనుకోవడం, అందువల్లమే మితర్లకంటే యెక్కువ కష్టాలు పడ్డా మనకోవడం భ్రాంతి. మాకు సంఘంలో గల పెద్దరికం చాత మమ్మల్నింత గొప్పచేసి మాకంటే వేరన్నారు గాని, నిజాని కట్లాటివాం డ్లెందరో యే కాలంలోనైనా వుండి వుంటారు. వాం డ్లేదో సామాన్యులు గనుక వారి పేర్లు ముందుకు రాలా. వంతకూ కష్టా లేమిటి, సుఖా లేమిటి? అవి దేనికి సంబంధించినవి? కర్మానుభవం తప్ప దనుకుంటే వ్యక్తికి సుఖదుఃఖాలు సాధారణవిషయాలు. సుఖం వచ్చినపుడు పొంగిపడి, కష్టం వచ్చినపుడు బోర్లబడడం అవివేకం. వివేకంతో ప్రవర్తించే వాడికి శాంతి లేని సందర్భముండదు.

నేను మహాప్రభో, తమ రట్లా సెలవిస్తారు! సప్తద్వీప సామ్రాజ్యాన్ని పరిత్యజించి, ఒక సామంతుని పట్టణంజేరి, అందు భార్యతో, కన్నబిడ్డతో దుస్సహమైన ఊడిగానికమ్ముడుపోవడం అదంతా కంట తడిపెట్టకుండా జరపడం సామాన్య కష్టమని సెలవిస్తారా?

హరి: నీవు వట్టి పిచ్చివాడవోయ్. ఒక చక్రవర్తికి రాదగ్గ కష్టమంతకంటే యేదోయ్? మాటకోసం సర్వస్వం గోల్పోయి యింటిలిపాదీ ఊడిగాని కమరాల్సొచ్చిన సామాన్య కుటుంబీకులకు, అట్లాటి చక్రవర్తికీ భేదమేమిటోయ్ ఒక వేదాంతికి?

నేను. (నమస్కరిస్తూ) స్వామీ, తమ వినయం కీర్తికి తగింది కానీండి, తమ జీవితం సామాన్య జీవితమాండి?

హరి: అట్లా గడుగుతావంతకంటే మమ్మల్నే మనమన్నానోయ్ వార్నడగడ మెందుకాని, నీ మనుకోనప్పుడు?

నేను: తమ రేమైనా సెలవీండి, తమ యశస్సు అవర్ణనీయం.

హరి: నీకు మాపట్ల మున్న భక్తి అంతకంటేనూ.

నేను: (ఆశ్చర్యంతో) అరరే! ఎంత మహానుభావులు కాకుంటే, చేసిన బాసకొరకు అతి సుకుమారులైన భార్యాపుత్రులను, తమరిని ఆ విధంగా నట్లాటి తుచ్ఛులకమ్ముతారా అండీ!

హరి: ఈ విషయాన్ని చంద్రమతీదేవిని ప్రశ్నిస్తే బాగుండును. వారి నోట నేమని విందువో! భార్యయని, పుత్రుడని నీవే అన్నావుకదా-అంతకంటే దాన్నిగురించి మేమేమీ చెప్ప మీ కొంచెంతప్పు: సకలం భరించ గలగడానికి, నరకంనుంచి ఉద్ధరించడానికి యేర్పడ్డ వ్యక్తులు కదా!

నేను: (అత్యాశ్చర్యంతో) ఎంత ఉన్నతాదర్శాలు! ఆహా! లోకానికి వాట్నుండి యెట్లాటి యధఃపతనం! (కొంచెమాగి) మరొక విషయం స్వామీ, మహాత్ములు మహర్షు లంటారుగదా, యెక్కడో, యే కారణంచేతనో, యెవరిమీదో యేదో పందెం చరిచామని వచ్చి తమ ర్నట్లా మాయచేసి బాధపెట్టిన విశ్వామిత్రులవారేం సత్యసంధులండీ?

హరి (చిరునవ్వు నవ్వి, తలయూచి) నీ వాయువ్ వట్లను బట్టే జగజెట్టివిలా గున్నావ్! సత్యసంధుడు పందెమెయ్యరాదంటావా? పందెమేసి తర్వాత గెలిచే సదుపాయాలు విచారించడం వారి సత్యసంధతకు లోప మంటావా? అట్లాగైతే భోంచెయ్యడానికి చేతిని వాడడం గూడా నట్లాటి లోపమే కావాలి! ఇంతకూ, సత్యనిర్ణయానికేగా వారి పందెం? ఈ విమర్శంతా అనవసరం. జరిగిందానివల్ల మంచో, చెడుగో గలిగింది మాకు. మా కర్మానుభవంలో నట్లాగున్నపుడు విశ్వామిత్రులవారు తద్విషయంలో నిమిత్తమాత్రులు. వా రెన్నటికీ మహర్షులే, మహాత్ములే.

నేను: చిత్తం. అంత శక్తిమంతులైన వసిష్ఠులవారు మాట మాత్రమైనా తమతో చెప్పకపోవడ మెట్లాటిదండీ? 'జాగ్రత్త! విశ్వామిత్రుడేయొత్తెత్తుతాడంటే తమ రే సదుపాయం విచారించుకునేవారో? సదుపాయ విచారణ న్యాయమని సెలవిచ్చారుగా!

హరి: అంటే, వారుమటుకు పందెగాండ్రలో నొకరుగారా. తమ గెలుపు కదొక ఉపాయం కాదా అని కూడా కాదూ నీశంక? దానికి సమాధానం విను: తమ మాట తప్పక నెగ్గుతుందనే నమ్మకం లాకపోతే ఆ మహాసభలో నంత నీచమైన పందెం వేస్తారా? తమ శిష్యుని స్థైర్యలక్షణాన్నో మూలాగ్రంగా నెరుగున్నవారుకాబట్టి, "మన కెందుకు, చూస్తుందాము; విశ్వామిత్రుడు పోయే పోకళ్ళన్నీ పోనీ" అని ఊరుకున్నా రనుకుంటాం. మేం పసివాండమైతే 'నాయనోయ్' జాగ్రత్తోయ్!' అని హెచ్చరించాలిగాని మా బోట్లనుగూడా హెచ్చరించాల్నా? నిరంతర జాగరూకతాలక్షణుడు గాని వాడు రాజ్యార్హుడు గాడన్నమాట నెరుగనివారు గారు శ్రీ వసిష్ఠులవారు.

నేను: అయితే యీ, విషయంలో నా లక్షణమేమైందండీ?

హరి కర్మఫలా నిలక్షణమైంది.

నేను: చిత్తం ఇంకొక్క చిన్న శంక చేసిందంతా చాలక తమకా నక్షత్రకుణ్ణంటగట్టడ మెందుకండీ విశ్వామిత్రులవారు?

హరి: అదీ మామీద దయచేత చేసిందే. "పాప మీ తన్నింత కష్టపెడ్తున్నామే, అడుగడుగూ నక్షత్రకబాధ సమిస్తే వీడి పోరుబడ్డాక వీ యేమిటీ గొడవని, లేదంటే దాంతో వీడు ఏదో గట్టున బడ్తా"డని యేర్పరిచిందేగాని మరోటి కాదు.

నేను ఆహా! యెప్పటి కపుడు వాళ్ళెదో విధంగా సమర్థిస్తారు తమరు! తర్వాత, తమరంటే ప్రజల కపరిమిత ప్రేమని వింటామే, వా రెట్లాగూరుకున్నారండి తమర్ని వారట్లా చేస్తూంటే?

హరి: మా ప్రజలు మీ కాలప్పుజలంటి వారు కారు. జగత్తంతా కర్మబద్ధమని వారిలో ప్రతివారూ మనసార నమ్మి తదనుగుణ్యమైనట్లు ప్రవర్తించేవాండ్లు. 'బుద్ధిః కర్మానుసారిణీ' ప్రభువుల బుద్ధి యట్లా వర్తిస్తున్నపుడు కాదన్నానికి మన మెవరం అని మనస్సులలో ననుకుని శారీరకసంబంధంచాత కంట తడిపెట్టుచు కొంత దూరం సాగనంపి మాచే నివారితులై ఆగిపోయారు.

నేను: (తీవ్రంగా) తమ రాజ్యంలో ప్రజాపరిపత్తులు లేవండీ, జరుగుతున్నదాన్నె వగించుకుని తీర్మానించడానికి?

హరి: దీనికి సమాధానం మే మిప్పుడు చెప్పిందాన్లోనే వుంది. నీవు వర్తమానకాల లక్షణంతో కొన్నికోట్ల సంవత్సరాల్నాడు జరిగిన విషయాన్ని పరీక్షిస్తున్నావ్. కొంచెం విచారించు, అన్నీ విశద మాతాయ్.

నేను: చిత్తం పోనీండి. కాశీవిభు లేమైనారు? ఇంత సార్వభౌములై రిగినవారు కొందరైనా అంత మహానగరంలో లేరా? అసలా నగరానికి ద్వారాల్లేవా? ఇట్టి తేజోమయమూర్తు లెవరా యని ద్వారపాలు రనుమానపడరా? పడి విచారించి కనుక్కోరా? అంతవర కెందుకూ, నక్షత్రకుడి వేలంపాట విన లేదా యెవరూ? ఎవరైనా పోయి ఆయూరి ప్రభువుతో మనవి చేయలేదా? వా రెట్లా గూరుకున్నారా అని మా అందరి ఆందోళం.

హరి: ఇదంతా వింటూంటే మాకు చిత్రగా వుంటుంది. ఈ శంకలన్నీ తపస్సంపన్నుల నెరుగనివారికి తోచే వనుకుంటాం. అంత మాత్ర మనుకూలసంఘటనం కల్పించలేని నిస్సారతపోబలం గాదు, విశ్వామిత్రులవారి శక్తి. అందరూ చూచారు, విన్నారు, పొయ్యారు, జరగాల్సింది జరిగింది.

నే. (అత్యాశ్చర్యంతో) ఆహా ఆహా! ఏంకాలం, ఏం సత్య కాలం. స్వామీ, మాయమ్మ, మాతల్లి, మా పరమపతివ్రతామణులలో నొకరైన చంద్రమతీ దేవి యెట్లా గోర్చుకున్నారండీ?

హరి: నీవు పిచ్చివాడ వని యిదివరకే చెప్పామనుకుంటాం. మీరంతా నా మెను పరమపతివ్రతగానే యెరుగున్నారు కాని, మాకాలంలో స్త్రీరత్నంగా నెరుగరు. అందుకనే మీకాలం వాండ్ల గ్రంథాల్లో, నాటకాల్లో నామెనొక మీ కాలపు సామాన్య గృహిణిగా చిత్రించి వలవల నేడ్పించారు. ఒకాయ నామె నేలబడి కాళ్లు జాపి తలమోదుకుందనే వ్రాసాడు ద్విపదకావ్యంలో. అవన్నీ విన్నప్పుడు చూచినపుడు ఆమె, మేము చిరునవ్వు నవ్వుకుంటూంటాం. ఎట్లా గోర్చుకున్నా రన్నదానికిందాక మే మిచ్చిన సమాధానంలోనే వుంది. మామతం వారిది కాదనుకున్నారా? మే మెట్లా గోర్చుకున్నామో వారూ నట్లాగే ఓర్చుకున్నారు. కుమారులైన లోహితాస్యుడు నట్లాగే ఓర్చుకున్నారు. ఓర్పుకోక చేయగలిగిందేమిటోయ్?

నేను: ఒక్కకుంటి ప్రశ్న. తమ రెక్కువ కష్టాలు పడ్డారా? నలచక్రవర్తి, రాములవారు ఎక్కువకష్టాలు పడ్డారా?


హరి. కుంటిప్రశ్నంటూ అడగడ మెందుకూ? మేమా విషయ మెన్నడూ విచారించలా, ఇప్పుడు విచారించం. వినా మమ్మల్నడగడమెందుకూ? వార్నే అడుగు? కష్టాలన్నమాటకు మే మనుకునేది యిందాకే చెప్పాం.

నేను చిత్తం. తమ కాలంలో ప్రజలలో నెప్పుడూ నేలాటి యసంతుష్టి ఉండేది కాదని వినువుతాన్నిజమేనాండి.

హరి: ప్రతివిషయంలో ధర్మశాస్త్రవేత్తల నిర్ణయానుసారంగా వ్యవహరించే కాలంలో ప్రజానుమోద మెందు కుండదూ? ఎప్పుడైనా సంకట స్థితి తటస్థించినా, మార్పు చేయవలసి యున్నా కలరుకదా మహర్షులలో నెవరకొకరైనా? వారి యనుమతిసర్వజనాదరణీయంగదా? దానిని పొంది వ్యవహరించేటప్పుడు సకల జనాంగీకార మెందుకు కాదూ? ఇంతకూ 'నావిష్ణుః పృథివీపతిః' అని ప్రజలనుకొని, ప్రజలు బిడ్డలని ప్రభువులను కొన్నప్పుడు నీవన్న అసంతుష్టెట్లా వుంటుంది?

(21 వ పేజీ చూడుడు)


రాళ్లు అమర్చిన రిస్టువాచి రు 20/8



స్విస్ మేడ్. సరిగా టైంచూపును. ప్రతీదీ 3 ఏళ్ల గ్యారంటీ. గుండ్రం లేక చతురం క్రోమియంకేసు రు. 20/8 మేలిరకం రు. 25/- బల్లపరుపు ఆకారం క్రోమియంకెసు రు. 30/- రోల్డుగోల్డు (10 సం. గ్యారంటీ) రు. 55/- 15 రాళ్ల క్రోంకేసు రు. 38/- 15 రాళ్ల రోల్డుగోల్డు రు. 75/- రెక్టాంగ్యులర్, వంపుగలది లేక టాను ఆకారము క్రోమియం కేసు రు. 42/- మేలిరకం రు. 45/- రోల్డుగోల్డు (10 సం. గ్యారంటీ) రు. 60/- రోల్డుగోల్డు 15 రాళ్ల రు. 30/- అలారం టైంపీసు: ధర రు. 18/-, రు. 22/- పెద్దసైజు రు. 25/- పోస్టేజి ఉచితము.
ఏరెండు కొనువారికైనా పోస్టేజి ఉచితము

H. DAVID & CO.,
Post Box No. 11424, CALCUTTA

# మలయా యుద్ధవీరుడు జాక్ బ్రేజియర్

(7-వ పేజీ తరువాయి)

వాదకమ్యూనిస్టు ట్రేడ్‌యూనియన్ మంచిదా, బ్రేజియర్ స్థాపించే మితవాద యూనియన్‌లు మంచివా అనే ప్రశ్నకు సమాధానం వారు తేలికగానే ఊహించుకున్నారు.

బ్రిటిష్ ఎక్కాంబెంట్‌లు, ఇతర ప్రముఖ కన్సర్వేటివ్‌లు నిర్వహిస్తున్న 'స్ట్రైట్స్‌టైమ్స్' పత్రిక వ్యాఖ్యలు ఈ ఊహను బలపరుస్తున్నవి. 1948 వ సం. మే 25 వ తేదీన బ్రేజియర్‌ను గురించి ఆ పత్రిక ఇల్లా వ్రాసింది: "కమ్యూనిస్టు ప్రాబల్యమును గురించి అతనికి తెలిసినంత మరెవ్వరికీ తెలియదు. దానిని అరికట్టటకు అతడు కృషిచేస్తున్నట్టు మరెవ్వరు చేయటం లేదు." ప్రస్తుత సంఘర్షణ ప్రారంభం కావటానికి ఆరు నెలల క్రితమే, కమ్యూనిస్టులు రాజకీయాలు వదలి ఆయుధ సంఘర్షణ ప్రారంభించవచ్చునని బ్రేజియర్ చెప్పినప్పుడు, అది 'చక్కని ఊహా ప్రపంచవిహార'మని అందరూ వెక్కిరించారు. ఊహాగానంవలనగాక, ట్రేడ్‌యూనియన్‌లలో బ్రేజియర్ పలుకుబడికల్ల తమ ప్రాబల్యంనశించి పోతున్నదని కమ్యూనిస్టులు గ్రహించి, అధికారం వశపరచుకోవటానికి వేరు మార్గాల నన్వేషిస్తారనే సంగతి గుర్తించటంవలననే బ్రేజియర్ అల్లా చెప్పగలిగాడు. మలయా, సింగపూర్‌లలోని ట్రేడ్‌యూనియన్‌లన్నీ తప్పని సరిగా 'రిజిష్టరు' చేసుకోవలెననీ, లేకపోతే చట్టవిరుద్ధ సంస్థలుగా ప్రకటించబడగలవనీ శాసించారు. రిజిష్టరైనా ప్రతి ట్రేడ్‌యూనియన్ ట్రేడ్‌యూనియన్ ఆర్డినెన్సుల ప్రకారం నిర్వహింపబడవలసివుంటుంది. ట్రేడ్‌యూనియన్ సలహాదారుగా బ్రేజియర్ ఆ ఆర్డినెన్సులను సంస్కరింపించి, ట్రేడ్‌యూనియన్‌ల ధనము, నిధులు కమ్యూనిస్టుల చేతులలోనికి పోవటానికి వీలు లేకుండా కట్టుదిట్టాలు చేశాడు. ట్రేడ్‌యూనియన్ అగ్రనాయకులలో, రష్యా, అఖిల మలయా ట్రేడ్‌యూనియన్ సంస్థలలో కమ్యూనిస్టులకు అధిక ప్రాబల్యము వున్నది. ట్రేడ్ యూనియన్‌ల సొమ్ముతోనే కమ్యూనిస్టుపార్టీ నడుస్తున్నది. 1947 వ సం. లో ట్రేడ్‌యూనియన్ ఆర్డినెన్సు సవరణచేసి, ఏ ట్రేడ్‌యూనియన్‌కూడా తన ఆదాయంలో 10 వ వంతుకు మించిన మొత్తం రష్యా, అఖిలమలయా ట్రేడ్‌యూనియన్‌లకు చెల్లించరాదని నిబంధనచేశారు. ట్రేడ్ యూనియన్‌ల లెక్కలు విధిగా తనిఖీ చేయించాలని నిబంధన చేసి, వాటి సొమ్మును కమ్యూనిస్టులు ఇతర పనులకు వినియోగించుకొనటానికి వీలులేకుండా చేశారు. ఇందువలన ట్రేడ్ యూనియన్‌ల సొమ్మును కమ్యూనిస్టుపార్టీ ప్రయోజనాలకు వినియోగించుటకు వీలులేకుండా పోయినది. ప్రభుత్వ ఉద్యోగములలో కీలకస్థానములను కమ్యూనిస్టులు ఆక్రమించుకొనుటకు వీలు లేకుండా చేయుటకు, ప్రభుత్వముచే గుర్తింపబడిన ట్రేడ్ యూనియన్‌లు ఇతర ట్రేడ్‌యూనియన్‌లతో (కమ్యూనిస్టుల ఆధిపత్యమున నున్నవానితో) కలసి, ఏ ఇతర ఫెడరేషన్‌గాను ఏర్పడకూడదని శాసించిరి. ఈ చర్యను అంతర్జాతీయ ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ నిరసించినప్పుడు, కార్మిక ప్రభుత్వ పాలనలో వున్న వలసరాజ్యములోనే ఇట్టి నిర్బంధము ఎందుకు పెట్టుతున్నారని పార్లమెంటులో టాండ్రిబెర్గ్ ఆక్షేపించినప్పుడు బ్రేజియర్‌కు చాల కష్టం కలిగింది.

బ్రిటిష్ అధికారవర్గాలకు, కమ్యూనిస్టులకు వినాశాత్మక సంఘర్షణ జూన్‌లో ప్రారంభమైనప్పుడు బ్రేజియర్‌కు చక్కని అవకాశము లభించెను. నిర్బంధకర శాసనములవలన కార్మికోద్యమముపై ప్రభుత్వమునకు ఎక్కువ కంట్రోల్ లభించెను. కమ్యూనిస్టు కార్మిక నాయకులందరు అడవులలోనికి పారిపోయి, ఇదివరకు జపాన్‌వారిపై ఉపయోగించిన ఆయుధములను ఇప్పుడు బ్రిటిష్‌వారిపై ఉపయోగిస్తున్నారు. వారిలో చాలమంది పోలీసు, సైనికులతో సంఘర్షణలలో మరణించిరి. 'అత్యవసర శాసనాల' ప్రకారం మొదటినెలలో అరెస్టు చేయబడిన 2 వేలమందిలో చాలమంది అతివాద కార్మికనాయకు లుండిరి. నాయకులు ఈ విధంగా జైళ్ళలోనికో, అడవులలోనికో పోవటంవలన సుమారు 100 యూనియన్‌లకు నాయకత్వము కరువయ్యెను. వీని నన్నిటిని, బ్రేజియర్‌తో సహకరించు, రాజకీయములలో పాల్గొనని మితవాదనాయకులు వశపరచుకొనగల్గిరి. ఇంతవరకు కమ్యూనిస్టు నాయకత్వమున వుండి, అనేక పర్యాయములు సమ్మెలు జరిపి, పని ఆటంకపరచిన సింగపూర్ నావికాకార్మికుల సంఘము, ఇప్పుడు ప్రభుత్వ కార్మిక ఆర్డినెన్సులను, కఠోరమగు అత్యవసర శాసనములను ఆమోదించు మితవాద నాయకుల చేతులలోనికి మారి, పునర్నిర్మాణమాయెను.

కాని జాక్ బ్రేజియర్‌కు ఇది అంతా సంతోషకరంగా లేదు. ట్రేడ్‌యూనియన్‌లు ఈ విధంగా భగ్నమైపోవటం అరకాళంగా తీసుకుని, అనేక తోటల మేనేజరు కార్మికులను హింసిస్తున్నారు. చాల చోట్ల పోలీసులు, కఠోరంగా వున్న శాసనాలను మరీ కఠోరంగా అమలు జరపుతూ, కార్మికులు తమ ట్రేడ్ యూనియన్ భవనాలలోకూడా సమావేశాలు జరపరాదని నిషేధిస్తున్నారు. కమ్యూనిస్టులు వైదొలగిన ఈ అవకాశాన్ని వినియోగించుకొని, ప్రభుత్వం ఇతర ట్రేడ్‌యూనియన్‌లను ప్రోత్సహించాలని బ్రేజియర్ అభిప్రాయం. "మనం కమ్యూనిస్టులతో పోటీ చేయాలి. కమ్యూనిస్టులను గెంపివంత మాత్రాన కమ్యూనిజం నాశనం కాదు" అని బ్రేజియర్ చెప్పుచుండును.

(కాపీరైటు)

# ఎమ్మిగనూరు తాలూకా సంపూర్ణాంధ్ర ప్రాంతము

(15 వ పేజీ తరువాయి)

ఈ కర్ణాటక ఏకీకరణ వ్యవహారములు ఇచ్చట, ఈ తెలుగు మెజారిటీ ప్రాంతంలో నిరాటంకంగా జరుగుచుండుటకు వారే కారణభూతులు. ఇంకను స్వాతంత్ర్యం హిందూదేశంలో శాశనం కాలే దనిమాత్రం పాఠకులకు మనవి.

5. ఎమ్మిగనూరు సబ్‌తాలూకాలో గ్రామాల విషయము :—ఎమ్మిగనూరు, మడికల్లు, నందవరం, నాగలదిన్నె, ఈ నాల్గు గ్రామాల్లో ఏవో కొంతవరకు కన్నడం మాట్లాడువారున్నారు. ఇంకను మిగిలిన 66 గ్రామాల్లో కన్నడభాష మాట్లాడువారు లేరు. అందరును తెలుగువారే. ఒకరిద్దరు కర్ణాటకులు పై గ్రామములకు ప్రచారమునకై పోయి శాంతితో వాపసు వచ్చినట్లు తెలియుచున్నది.

పై ఆధారములనుబట్టి చూడ ఈ ప్రాంతం తెలుగువారి దేనవి స్పష్టమగుచున్నది. ఈ విషయములన్నియు మన కర్ణాటక సోదరుల కందఱకును బాగుగా తెలిసినవే తెలిసియు, ఈ యన్యాయమును వారు నడుపుచుండుట ధనగర్వము చేతను, స్థానికఉద్యోగుల అండచేతనుమాత్రమే.

అయితే, ఒక విషయంమాత్రం స్పష్టంగా నున్నది. అది ఏమనగా: న్యాయము, సత్యము, ప్రజాబలము వీటికి ఎన్నటికైన గెలుపు తప్పదు. ఇప్పటికైనను ఈ చిన్న పొరపాటును గ్రహించి ఆకర్ణాటక సహోదరులు ఆత్మవంచన చేసికొనరని నమ్ముచున్నాను. ఈ వూరియందు స్థాపించబడిన కర్నాటకవాచనాలయముపై కనబరచిన పత్రికల యొక్క రాబడిచే జరుగుచున్నది. దాని రాబడి ముఖ్యముగ ఆంధ్రులదే అని చెప్పుట నిస్సందేహము. ఇట్టి అన్యాయము విన్యాసం ఉండ లేదేయబూనినపుడు, ఇక విద్యాహీనులు ఏరీతిగా నుందురో తెలియదు. స్థానిక హైస్కూలులో బాలబాలికలు 320 నుంచి 350 వరకు ఉన్నారు. ముఖ్యముగా ఆంధ్రవిద్యార్థులు నూటికి 83. కన్నడమువారు నూటికి 17. పెద్ద తరగతిలో చదువు విద్యార్థులు చాలామట్టుకు చుట్టుపట్ల గ్రామమువారు. ఈ వూరిలో బాలురకు హాస్టలు లేక చాలా యిబ్బందిపడుతున్నారు. ఆంధ్రసోదరులు దీనిని గమనించి ఒక హాస్టలు నెలకొల్పుదురని ప్రార్థన. ఇక్కడ ఉన్న ఎలిమెంటరీ స్కూళ్లలో ఆంధ్ర బాలబాలికలు చాలా ఎక్కువగా యున్నారు.

ఈక్రింద కనబరచిన విషయములుకూడ కర్ణాటకులకు స్పష్టపరచగలవు. ఈ సబ్‌తాలూకా జనసంఖ్య ఈ క్రిందివిధముగా నున్నది:

| | |
|---|---|
| ఆంధ్రులు | 59 097 |
| కన్నడులు | 13 131 |
| మహమ్మదీయులు | 6038 |
| మొత్తం | 78266 |

ఇచ్చటి బోర్డు ఉన్నతపాఠశాలయందు ఈ క్రిందివిధముగా విద్యార్థుల సంఖ్య యున్నది:

| | |
|---|---|
| తెలుగు చదువువారు | 267 |
| కన్నడం ,, | 45 |
| ఉర్దూ ,, | 27 |
| మొత్తం | 339 |

ఈ పై విషయాలు ఎమ్మిగనూరు ఆంధ్ర సంఘమువారు నాకు ఇచ్చినారు. వారికి నా ధన్యవాదములు.

# హరిశ్చంద్ర చక్రవర్తి

(10వ పేజీ తరువాయి)

నేను: ఆహా! అప్పుడు భూలోక మహాసుఖప్రదమై యుండాలి! మే మనుకునే స్వర్గమై యుండాలి!

హరి: ఏమో, మా కంతాసహజంగానే వుండేది.

నేను: చిత్రం. చివరి కొక్క సందేహం. దండనావిధానం విషయంలో తమ మత మేమనండీ!

హరి: మే మేదో గ్రహించలేవా అని స్థూలముగా మాట్లాడుతాం. నీ వేమేమో మాట్లాడుతున్నావ్. ప్రజల అసంతృప్తిని గురించి మేం చెప్పనదానా నీవిపుడడిగినదానికి సమాధానం లేదూ! ధర్మశాస్త్ర మీదంశన నెందుకు విధించిందన్నప్పుడు కదా మామతానికి తా వుంటుంది! అట్లాటి సందేహాలు తోచకుండానే నిర్ణయాలు నప్పుడే చిక్కురాసేరాసు. అధవా వస్తే యే మహర్షో వుండె చెప్పడానికి. నీ వడిగిన విధాన విషయమొక్కమాట చెప్పివెళ్తాం విను. దండనావిధానానికవకాశ మెంతతక్కువైతే ప్రభుత్వమంత బాగుందని గుర్తించు. మా కాలంలో నెన్నడో తప్ప అట్టి విధాన మొకటుందని మాకుగాని, మా ప్రజలకుగాని గమన ముండేది కాదు. లోక మెప్పుడూ నట్టి స్థితికొరకు పాటుపడడం మా మతం

నేను: మహాప్రభో, సెవు (నమస్కరిస్తూ) శ్రమ యిచ్చినందుకు క్షమింప ప్రార్థితులు.

హరి: సుఖీభవ! (నిష్క్ర)



# గ్రంథ పరిచయం

## ఆంధ్రదేశచరిత్ర సంగ్రహము

రచయిత: మల్లంపల్లి సోమశేఖరశర్మగారు. ప్రకాశకులు: ఆంధ్రవాఙ్మయకుటీరము, 22, దివాన్ రామయ్యంగారు రోడ్డు, పురశైవాకము, మద్రాసు. వెల రూ. 1-8-0.

మన జాతి, గొప్ప జాతి; మన దేశము అనాదిగా అఖండవైభవంతో వెలుగొందిన దేశము. ఖండఖండాంతరాలకూ మన ప్రతిభ ఏనాడో వ్యాపించి పోయింది మన చరిత్ర ప్రపంచచరిత్రలో సువర్ణాక్షరాలతో లిఖితమైన ఒక మహోజ్జ్వలాధ్యాయము.

కాని, అటువంటి ఉత్తమచరిత్రను అనుపూర్విగా, ఆదినుంచి యింతవరకు, పూసగ్రుచ్చినట్లుగా సమగ్రంగా తెలుసుకోవలెనంటే అటువంటి అవకాశం ఇంతవరకూ లేకనే పోవడం మన దురదృష్టమనక తీరదు. పారపుస్తకాలలోని కొన్ని స్థూలఘట్టాలూ, ఆంగ్లచారిత్రక గ్రంథాలలోని కొన్ని సాధారణ సన్నివేశాలూ తప్పితే, సమగ్రమైన, సర్వాంకషమైన, ప్రామాణికమైన ఆంధ్రచరిత్ర అనుపూర్విగా ఇంతవరకూ గ్రంథస్థం కాలేదు.

అటువంటి పెద్దకొరత ఈ ప్రకృత పుస్తకం మూలంగా అత్యల్పాలా తీరింది. పరిమాణంలో ఈ గ్రంథం చిన్నదే అయినా ఆంధ్రచరిత్ర అంతా ఇందులో బహు రసవంతంగా నిక్షిప్తమై ఉన్నది. పండితులకూ, పామరులకూకూడా ఆస్వాదనీయమై యుండుట ఇందలి మహత్తమ విశేషం. నీరసమైన చరిత్ర విషయాలను ఇంత రసవంతంగా కూర్చి, కమ్మని కథవలె అన్నిటినీ ఇంత సక్రమంగా జోడించి, ఇంత సరళసుందరమైన భాషలో రచించిన లేఖనపాటవాన్ని ఎంత కొనియాడినా తీరదు. ఈ గ్రంథాన్ని, ఏ దృష్టితో చూచినా, ఆంధ్రులందరూ తప్పక ఆదరించి తీరుతారనుటకు సందేహమే లేదు. అనవసరమైన భాష పట్టి పు పెట్టుకోకుండా, తెలుగు విద్యార్థు లందరిచేతా విధిగా దీనిని ముఖ్యపాఠ్యగ్రంథంగా చదివించినట్టయితే విద్యాశాఖాధికారులు దేశానికి, జాతికి ఎంతో మేలు చేసినవా రవుతారు.

## 'తెలుగు స్వతంత్ర'

శ్రీ ఖాసా సుబ్బారావుగారు సంపాదించి, ప్రచురించుచున్న సాంఘికరాజకీయ వారపత్రిక తెలుగు స్వతంత్ర తొలిసంచికలో 48 పుటలలో 'ఘంటాపథం' 'జనవాక్యం' అను సార్థకశీర్షికలు, సాహిత్య, రాజకీయ వ్యాసములు, కథలు, గేయాలు, చుటుకులున్నవి. సంపాదకీయమూ, శ్రీ ప్రకాశం పంతులుగారి సందేశమూ ఈ పత్రిక లక్ష్యములను వివరించుచున్నవి. వెల-పావలా సాలు చందా- రూ 12/-లు. విలాసము: 156, లాయిడ్స్ రోడ్డు, మద్రాస్.


## పూవు మీా అదృష్టము చెప్పగలదు.

నీ భవిష్యత్తులో ఏమి జరుగబోవునదిన్నీ నీసరియైన చర్య గురించిన్నీ నీవు తెలుసుకొన గోరినట్లయితే, ఒక పోస్టుకార్డుపైని నీ కిష్టమగు ఒక పుష్పము పేరున్నూ నీవు వ్రాయు తేదీవేళ వివరమున్నూ నీ సరియైన చిరునామాయున్నూ వెంటనే వ్రాసిపంపుము.

జ్యోతిష శాస్త్రములోని రహస్యగణితీమూలముగా మేము గుణించి. నీవు కార్డు వ్రాసిన తేదిలగాయతు 12 మాసములలోను నీయొక్క అదృష్టము, లాభనష్టములు, జీవిత మార్గము, ఏ వ్యవహారములో నీకు జయముకలుగును, నీ ఉద్యోగమువిషయములో మంచి చెడ్డలు, మార్పులు, ఆరోగ్య విషయము, పరదేశ గమనము, తీర్థయాత్రలు, వివాహము, స్త్రీసుఖము, సంతానము, నిధినిక్షేపములు, లాటరీ,అకస్మాద్ద్రవ్యలాభము, మొదలగువానిని గురించి స్పష్టముగా మాసవారీగా వ్రాసి రు. 1-4-0లకు మాత్రము వి.పి.గా పంపగలము. (వి.పి. చార్జీలు ప్రత్యేకము). దుష్టగ్రహము లేవైన ఉన్నయెడల శాంతిచేయు విధానము కూడా తెలుపుడుచేయడమగును. వివరములు మా పూచీపైని పంపబడును. మేము పంపిన భోగట్టా నీకు తృప్తిగానుండనియెడల, సైకము వాపసుచేయబడును. ఒకసారి పరీక్షించి చూడుడు.

SERVE SIDHI JOTISH MANDIR,,
(A.P.M) KARTARPUR (E. P.)